క్లుప్తంగా

27న ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపును ఈ నెల 27న లెక్కించనున్నట్లు ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ఈఓ ఎస్.మోహన్‌బాబు లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ మండపం వద్ద కొనసాగే లెక్కింపులో ఆసక్తి గల భక్తులు పాల్గొనాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్ల బదిలీ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్‌రెడ్డి బదిలీ చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యాదగిరిగుట్టలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్ రెడ్డి పదోన్నతి కల్పిస్తు తెల్లాపూర్ మున్సిపాలిటి కమిషనర్‌గా బదిలీ చేశారు. కాగా సెక్రటేరియట్‌లో ఏఎస్‌ఓగా విధులు నిర్వహిస్తున్న లింగస్వామి బదిలీపై యాదగిరిగుట్ట మున్సిపల్ కమినర్‌గా రానున్నారు.

ఆలేరు మున్సిపల్‌కు పదోన్నతి, బదిలీ

ఆలేరు : ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం సీడీఎంఏ ఉత్వర్వులు జారీ చేశారు. ఆలేరులో మూడో శ్రేణి మున్సిపాలిటీ కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీనివాస్‌కు పదోన్నతి కల్పిస్తూ భూపాలపల్లి రెండో శ్రేణి మున్సిపాలిటీకి పోస్టింగ్ ఇచ్చారు. శ్రీనివాస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆరు నెలల్లోనే ఆయన బదిలీ కావడం గమనార్హం. సీడీఎంఏలో సూపరింటెండెంట్‌గా కొనసాగుతున్న వెంక్రటాములును ఆలేరు మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.

చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌కు..

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహరెడ్డికి పదోన్నతి లభించింది. ప్రస్తుతం గ్రేడ్–3 కమిషనర్‌గా ఉన్న ఆయనను గ్రేడ్–2 కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన ఆయనకు ఇక్కడే పోస్టింగ్ ఇచ్చారు.

ఏఎస్ఐ సైదిరెడ్డికి పదోన్నతి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సైదిరెడ్డికి ఎస్‌ఐగా పదోన్నతి లభించింది. 1989 బ్యాచ్‌కు చెందిన సైదిరెడ్డికి 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2015లో ఏఎస్‌ఐగా ప్రమోషన్ లభించింది. తాజాగా ఎస్‌ఐగా పదోన్నతి లభించింది. ఎస్‌ఐగా పదోన్నతి పొందిన సైదిరెడ్డిని ఎస్ఐ భాస్కర్‌రెడ్డితో పాటు పోలీస్‌సిబ్బంది సన్మానించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుపై విచారణ

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన సింగారం ఉప్పలయ్య, అనంతుల గురుమూర్తి, అనంతుల ఉమేష్, యాదండ్ల సత్తయ్యలు కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన గూడెపు వెంకటయ్య ఈ నెల 12న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అట్రాసిటి కేసు నమోదు చేసి మంగళవారం యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురి వాంగ్మూలాన్ని రికార్డు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ జి.సైదులు, పీసీలు వెంకన్న, జహంగీర్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన సుంకరి రవికుమార్‌పై గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ నెల 15న బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారు. కాగా మంగళవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుపై చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి విచారణ జరిపారు.

తులసి మొక్కల పంపిణీ

భువనగిరి : డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకుని మంగళవారం స్థానిక సంతోషి మాత దేవాలయం వద్ద బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోగిరెడ్డి శ్రావణి ఆధ్వర్యంలో తులసి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు వైజయంతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, నాయకులు బోక్క జ్యోతి, నాగమణి, శ్రీదేవి, పోచమ్మ, లక్ష్మమ్మ, ఉడుత భాస్కర్, రామకృష్ణ, నరసింహారావు, మల్లికార్జున్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మోత్కూరు : మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకురాలు బుషిపాక బుచ్చమ్మ, బాసోజు సుగుణమ్మ, అనాజీపురం గ్రామానికి బీఆర్‌ఎస్ నాయకుడు చుక్క భిక్షపతిలు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను మంగళవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, జిల్లా నాయకులు పైళ్ల దయాకర్‌రెడ్డి, కొండా సోంమల్లు, దాసరి తిరుమలేష్, గజ్జి మల్లేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

బీబీనగర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిరజ్యోతి, పోలీస్ సిబ్బంది వెంకటశ్రీను, రాములునాయక్, లలిత పాల్గొన్నారు.

‘లో లెవల్’ కష్టాలు తీరేదెప్పుడో

- బిక్కేరు వాగుపై 30ఏళ్ల క్రితం లోలెవల్ కల్వర్టుల ఏర్పాటు
- ఏటా వర్షాకాలంలో మునుగుతున్న వంతెనలు
- గ్రామాలకు నిలిచిపోతున్న రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పోతిరెడ్డిపల్లి వద్ద బిక్కేరు వాగుపై ప్రమాదకరంగా ఉన్న లోలెవల్ వంతెన

ఆత్మకూరు(ఎం) : మండల పరిధిలోని బిక్కేరు వాగుపై పలు గ్రామాల మధ్య దాదాపు 30సంవత్సరాల క్రితం లో– లెవల్ కల్వర్టులను నిర్మించారు. వర్షాకాలంలో ఈ లో– లెవల్ కల్వర్టులపై బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఈ కల్వర్టులు ఇప్పుడు ప్రమాదకరంగా మారాయి. భారీ వర్షాలు కురిస్తే కల్వర్టులపై మోకాళ్లలోతు వరద నీరు చేరి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏటా ఇవే కష్టాలు ఎదురవుతున్నా..పాలకులు, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. లో లెవల్ వంతెన స్థానంలో హై లెవల్ వంతెనలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థలో కల్వర్టులు..

మండలంలో పీఆర్ పరిధిలో మొరిపిరాల– ఆత్మకూరు(ఎం), కొరటికల్– ఆత్మకూరు(ఎం), పోతిరెడ్డిపల్లి – ఆత్మకూరు(ఎం) మధ్య బిక్కేరు వాగుపై లో లెవల్ కల్వర్టులు ఉన్నాయి. ఆర్అండ్‌బీ పరిధిలో కూరెల్ల–రాఘవాపురం మధ్య నిర్మించిన కల్వర్టు ఉంది. అయితే బిక్కేరు వాగుపై నిర్మించిన కల్వర్టులన్నీ చాలా ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. కల్వర్టులపై గల సిమెంట్ దిమ్మెలు కూలిపోయాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టుల ఎత్తు తక్కువగా ఉండడంతో వర్షాకాలంలో రాకపోకలు సాగించేందుకు మండలంలోని మొరిపిరాల, ఆత్మకూరు(ఎం), కొరటికల్, పోతిరెడ్డిపల్లి, పల్లెపహడ్, ఇప్పల్ల, సింగారం, కాల్వపల్లి గ్రామాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరదలు వచ్చే సమయంలో మండల కేంద్రానికి రావాలన్నా.. భువనగిరి, మోత్కూరుకు వెళ్లాలన్నా రెండు మూడు రోజుల వరకు వెళ్లలేక పోతున్నామని పలువురు వాపోతున్నారు. లో లెవల్ కల్వర్టులను తొలగించి హైలెవల్ వంతెనలు నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



బిక్కేరు వాగుపై నిర్మించిన కల్వర్టులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆత్మకూరు(ఎం)– కొరటికల్ మధ్య బిక్కేరు వాగుపై కల్వర్టు పూర్తిగా దెబ్బతింది. కల్వర్టు నిర్మాణం కోసం నిధులు మంజూరైనవని అధికారులు చెబుతున్నారు. కానీ నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించడం లేదు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తే ఇబ్బందులు ఎదురవు

– కాలె మల్లేశం, పల్లెపహాడ్

హై లెవల్ వంతెన నిర్మించాలి



పోతిరెడ్డిపల్లి వద్ద బిక్కేరు వాగుపై గల కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అత్యవసర పరిస్థితుల్లో తప్పా బయటకు వెళ్లే పరిస్థితి ఉండదు. హైలెవల్ వంతెన నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాం.

– నాగుల యాదగిరి, పోతిరెడ్డిపల్లి

ప్రతిపాదనలు పంపించాం



మొరిపిరాల, కొరటికల్, పోతిరెడ్డిపల్లి బిక్కేరు వాగుపై కల్వర్టు నిర్మాణం కొలతలు తీసుకుని హైలెవల్ వంతెనల కోసం ప్రతిపాదనలు పంపించాం. ఇంకా నిధులు మంజూరు కాలేదు. రాఘవాపురం– కూరెల్ల కల్వర్టు ఆర్అండ్‌బీ పరిధిలో ఉంది.

– సుధాకర్, ఏఈ పీఆర్ విభాగం, ఆత్మకూరు(ఎం)

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న కల్లూరి మల్లేశం

భువనగిరిటౌన్ : జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. మంగళవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్యకు, మేఘా కంపెనీ ఏఎం కార్యాలయంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీను , వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, మహేష్, వంగూరు జంగయ్య, జంగయ్య, లింగస్వామి, మైసయ్య, కరుణాకర్, పరశురాం ఉన్నారు.

సీఐటీయూ సమావేశం..

జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉడుత సోములు, ప్రసాదు, తుర్కపల్లి నరసింహ, శ్రీరాములు, నరసింహ, లక్ష్మణ్ నాయక్, కృష్ణ, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఆపద సమయంలో అండగా ఉంటానని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. మండలంలోని వాలు తండాకు చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దీరావత్ లింగా నాయక్ మాతృమూర్తి హీరా ఇటీవల మృతి చెందింది. మంగళవారం లింగా నాయక్‌ను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మర్యాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కొండ్ర బాలును పరామర్శించారు. కార్యక్రమం లో మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, గొడుగు చంద్రమౌళి, మార్కెట్ కమిటీమాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్, మోటే వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ భరత్, కట్టా శ్రీకాంత్ గౌడ్, ప్యారారం రాములు, అన్నారు గణేష్, కొండ్ర సాయి కుమార్ పాల్గొన్నారు.

టోల్ ప్లాజా నిర్వాహకుల నిర్లక్ష్యంతో గొర్రెలు మృతి

చౌటుప్పల్ రూరల్: పంతంగి టోల్‌ప్లాజా వద్ద హైమాస్ట్ లైట్ల కోసం భూమి పైనుంచి వేసిన విద్యుత్‌తీగలు తగిలి మంగళవారం ఆరు గొర్రెలు మృతిచెందాయి. టోల్‌ప్లాజా నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో ఉన్న హైమాస్ట్ లైట్ల కోసం విద్యుత్ తీగలు భూమి పైనుంచి తీసి మట్టి కప్పివేశారు. టోల్‌ప్లాజా పక్కనే ఉన్న నైలీ కంపెనీలోకి లారీలు వెళ్లడంతో మట్టి కప్పిన తీగలు బయటకు తేలాయి. గుండ్లబావి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ఆవుల నర్సింహ మంగళవారం తన గొర్రెలను అటువైపు తోలుకెళ్లగా.. ఆ విద్యుత్ తీగలకు తగిలి ఆరు గొర్రెలు మృతిచెందాయి. టోల్‌ప్లాజా నిర్వాహకుల నిర్లక్ష్యం వలనే తన గొర్రెలు మృతిచెందాయని, గొర్రెల కాపరితో పాటు గుండ్లబావి గ్రామస్తులు టోల్‌ప్లాజాలోని ఆఫీస్ ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో టోల్‌ప్లాజా నిర్వాహకులు నష్టపరిహారంగా రూ.65వేలు ఇచ్చారు.

రక్తదానం చేయడంలో యువత ముందుండాలి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి : రక్తదానం చేయడంలో యువత ముందుండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకట్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన, కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 74 మంది రక్తదానం చేయగా 64 మందికి కంటిపరీక్షలను నిర్వహించారు. పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్తదాదానం పై గ్రామీణ ప్రాంతాల యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల బారీన పడిన వారికి, తలసేమియా రోగులకు రక్తం ఎంతో అవసరం ఉంటుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ఉపేందర్‌రావు, డైరెక్టర్లు షేక్ హమీద్ పాష, ఎస్ఎస్‌చారి, రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు హనీఫ్, కార్యదర్శి డాక్టర్ సుమంత్, జ్ఞానప్రకాష్‌రెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, కరిపే నర్సింగ్‌రావు, తంగళ్లపల్లి రవికుమార్, ఫక్కీర్ కొండల్‌రెడ్డి, చల్లగురుగుల రఘుబాబు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు గొర్రెల కాపరులు ఐక్యంగా ఉద్యమించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం) : హక్కుల సాధనకు గొర్రెల కాపరులు ఐక్యంగా ఉద్యమించాలని గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఎస్ గార్డెన్‌లో నిర్వహించిన గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం మండల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో రూ. 2లక్షలు నగదు బదిలీ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డీటీ ఎండీషఫీయోద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. గునమోని స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, గుండెబోయిన స్వామి, నరాముల గణేష్, మజ్జిగ రాంబాబు, కవిడె నర్సింహ, దుర్గం యాదమల్లు, కొసన కిష్టయ్య, కొరె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, షూ అందజేత



రాజాపేట : పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ చందా రమేష్

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌లను ఎంఈఓ చందా రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, కర్ణాకర్, ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, సరిత, రామచందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : షూ పంపిణీ చేస్తున్న నాయకులు

విద్యార్థులకు షూ..

బీబీనగర్: మండలంలోని జమీలాపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మాజీ ఎంపీపీ గోపాల్‌రెడి, మాజీ ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు స్వప్న పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పరిసరాల పరిశుభ్రత అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి, ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డు నిర్మించాలి

రామన్నపేట : ఆసీఫ్‌నహర్ కాలువపై శోభనాద్రిపురం వద్ద నిర్మించిన వంతెనకు ఇరువైపులా ‘అప్రోచ్‌రోడ్డు వేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఎండీ రశీద్ కోరారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో వంతెన వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గోగు లింగస్వామి, కొమ్ము అంజమ్మ, వెంకటేష్, ఎండీ లతీఫ్, బీంపాక ప్రశాంత్, ఇర్వి రవి, రమేష్ పాల్గొన్నారు.

వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వినతి

మోత్కూరు : రెవెన్యూ శాఖలో 61 ఏళ్లు దాటిన వీఆర్‌ఏ వారసులకు అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ 61 ఏళ్లు దాటిన వీఆర్‌ఏల మండల అధ్యక్షుడు జక్కుల ఎల్లయ్య మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డిలను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొడుగు మత్స్యగిరి, అంబటి ఎల్లేష్, బత్తిని కిషోర్ పాల్గొన్నారు.

కొమ్మాయిగూడెం పాలసంఘం చైర్మన్‌గా లింగస్వామి

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో మంగళవారం పాలసంఘం ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా లింగస్వామి మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బండ మధుకర్‌రెడ్డి, మోటె శ్రీనివాస్, గురజాల సుదర్శన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సాగర్ల శేఖర్, గురజాల రాంరెడ్డి నర్సిరెడ్డి,కాసర్ల కృష్ణారెడ్డిలు ఎన్నికయ్యారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన అంబోజు శ్రీనువాస్‌కు కన్నెబోయిన రాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెలు తొలగింపు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలోని సర్వేనెంబర్ 80లో గ్రామస్తులు అక్రమంగా వేసిన గుడిసెలను సోమవారం అర్ధరాత్రి అధికారులు తొలగించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మంగళవారం పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డిల్లు గుడిసెలు తొలగించిన ప్రదేశాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



వలిగొండ: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : భీమనపల్లి రైతువేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు



యాదగిరిగుట్ట: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోత్కూరు : సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వలిగొండ : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వానాకాలం రైతు భరోసా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలకేంద్రంలోని రైతువేదికలో రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారులు గోపాల్, వెంకటేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, తుమ్మల యుగంధర్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, బెలిద నాగేశ్వర్, రాం రెడ్డి, నోముల మల్లేష్, బోళ్ల శ్రీనివాస్, పలుసం సతీష్, గరిసె రవి, కంకల కిష్టయ్య జనార్దన్ రెడ్డి, సంజీవరెడ్డి, నాగేశ్వర్, సామ రాం రెడ్డి, తహసీల్దార్ దశరథ, ఏఓ అంజనీదేవి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట: రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, నాయకులు కానుగు బాలరాజు గౌడ్, హేలేందర్‌రెడ్డి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, బిక్షపతిగౌడ్, నువ్వుల రమేష్, కలకుంట్ల శేఖర్‌గౌడ్, పల్లెపాటి మహేష్, బూడిద భాస్కర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మంగళవారం రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సమీర్ పాల్గొన్నారు.

రాజాపేట : రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలువేరు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి, సత్యనారాయణ, కేదారి, రాపోలు లక్ష్మారెడ్డి, మన్నె రాములు, బొద్దుల నాగేష్, బత్తిని సుధాకర్, రాంగాళ్ల కృష్ణ, రావుల హరిబాబు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : రైతు భరోసా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, పాశం సత్యనారాయణ పాల్గొన్నారు. మండల కేంద్రంతో పాటు గుట్టుసింగారం, చౌల్లరామరం గ్రామాల్లోని రైతు వేదికల్లో మంగళవారం రైతునేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, తహసీల్దార్ శేషగిరి రావు, ఏఓ పాండురంగచారి, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, ఏఈఓ, నవనీత, అక్షర పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్, గుత్తా ప్రేంచందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, బుజ్జి, మందుగుల భాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, వీరమళ్ల వెంకటేశం, దోనూరి జైపాల్‌రెడ్డి, నర్సింహ, రమేష్‌బాబు, జగన్ పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం రైతు భరోసా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, ఇమ్మడి దశరథ గుప్తా, చిందం ప్రకాష్, పి.వెంకన్న, సిరాజోద్దిన్, పి.అయిలయ్య, పరశురాములు, నాగరాజు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఏఓ శ్రీనివాసులు, ఏపీఎం అంజయ్య, ఏఈఓ క్రాంతి, రేణుక, దశరథ గుప్తా, అయిలయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేష్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు క్లోం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, తోట శ్రీనివాస్, గునిగంటి వెంకటేష్, అంజయ్య, బండారు ప్రకాశ్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, కుక్క కుమార్, గ్యార సందీప్, నవీన్, రేవెల్లి యాదయ్య, మహేశ్, జయసూర్య, అంజమ్మ, హేమలత తదితరులు పాల్గొన్నారు. మండలంలోని భీమనపల్లి, జలాల్‌పురం, పెద్దరావులపల్లి గ్రామాల్లోని రైతు వేదికలలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఓ శైలజ, నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : రైతు భరోసా నిధులు రైతు ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంపల రామచంద్రారెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, ఎండీ రెహాన్, మదూరి జ్యోతి, జమీరొద్దిన్, గోదాసు పృథ్వీరాజ్, అక్రం, వెంకటేశం, నాజర్, పాల్గొన్నారు.

రైతు వేదికల్లో రైతు నేస్తం

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని గుండ్లెగూడెం, కొలనుపాక గ్రామాల్లోరి రైతు వేదికల్లో మంగళవారం సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు, అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, ఎంఈఓ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, సీఐ కొండల్‌రావు, ఏఈఓ శాలిని, స్నేహ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం, రాయరావుపేట గ్రామాల్లోని రైతు వేదికల్లో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు, అధికారులు వీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, డీహెచ్ఎస్ఓ సుభాషిణి, ఏఓ పద్మ, ఏఈఓలు ఉమామహేశ్వరి, అనూష పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంతో పాటు మాదాపూర్, దత్తాయిపల్లి రైతు వేదికల్లో మంగళవారం రైతునేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మోతిలాల్, తహసీల్దార్ దేశ్యా నాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏఓ ఉమాశ్రీ, ఏఈఓలు పృథ్వీ, కావ్య, రాకేష్, జెస్సీకా పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : ఆత్మకూరు(ఎం), పల్లెర్ల, కప్రాయపల్లి రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ బి. పూజ, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల, మర్యాల, మైలారం గ్రామాల్లోని రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓలు వెంకటేష్, మౌనిక రెడ్డి, రాజశేఖర్, రాజు నాయక్, రాజిరెడ్డి, బుడుమ శ్రీశైలం, తప్పట్ల బాలకృష్ణ బేద్యా నాయక్, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ ముత్యాల నాగరాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పబ్బు రాజు, సుర్వి నర్సింహ, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, రైతులు రమేష్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు చందేపల్లి, చాడ , మాటూరు గ్రామాల్లోని రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ నాగిరెడ్డి, శోభారాణి, ఏడీఏ శాంతినిర్మల, తహసీల్దార్ నాగదివ్య, ఏఓ రమాదేవి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏఈఓలు సురేష్, సంధ్య, సత్యనారాయణ, సంజీవరెడ్డి, జెన్న సిద్దులు, జల్తార్ రాజు పాల్గొన్నారు.

సకాలంలో రైతు భరోసా ఇవ్వడం హర్షణీయం



వంగపల్లి రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

యాదగిరిగుట్ట రూరల్: సకాలంలో రైతుభరోసా ఇవ్వడం హర్షణీయమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలోని రైతువేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. పలువురు రైతులు రైతు భరోసా రాలేదని తెలపగా ఆయన వ్యవసాయాధికారిణి సుధారాణితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఏఓ సుధారాణి, ప్రత్యేకాధికారి సబిత, ఏఈఓ శ్రీనివాస్, కానుగు బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.